


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A++' Grade
ISO 2001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooksvizag2019@gmail.com
ఫోన్ : 0891-2844000

MAY 26 - JUNE 01, 2024

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor & Publisher : Prof. M. James Stephen

సంపుటి : 3 | సంచిక : 120 | పేజీలు : 5

## బెస్ట్ వేల్యూ యూనివర్సిటీ

# ర్యాంకింగ్‌లో ఏయూ సత్తా

**20 దేశాల్లో 3349 ఉన్నత విద్యాసంస్థలపై అధ్యాయనం**

**అత్యుత్తమ వర్సిటీల్లో 301 స్థానం కైవసం చేసుకున్న ఏయూ**

**ఏయూ న్యూస్, మే :** బెస్ట్ వేల్యూ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ ఇన్ ఏసియాలో ఆంధ్రవిశ్వ విద్యాలయం సత్తా చాటింది. అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనభరచి మెరుగైన స్థానం సాధించింది. ఆసియాలోని 20 దేశాల్లో 3,349 ఉన్నత విద్యాసంస్థలకు ఈ సంస్థ ర్యాంకింగ్ ప్రకటించింది. వివిధ అంశాల్లో విశ్వ విద్యాలయాలను అధ్యయనం చేసి ఈ ర్యాంకులను ప్రకటించారు. ఏయూ అత్యుత్తమమైన వర్సిటీల్లో టాప్ 300లో నిలిచింది. అకడమిక్ క్వాలిటీ, విద్య సంబంధిత సేవలు తదితర అంశాలను పరిశీలించి ఈ ర్యాంకింగ్ అందించి నట్లు నిర్వా హకులు ప్రకటించారు. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులను ఇటీవల ఏయూ అందుకుంది. అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద రెడ్డి సమక్షంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన కు ఈ ఉత్తర్వూలను అందజేశారు.



## హెచ్‌పీసీఎల్ సీఎండీకి

# ఏయూ డాక్టరేట్



**ఏయూ న్యూస్, మే :** హిందుస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) సీఎండీకి ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టరేట్ లభించింది. ఈ మేరకు సీఎండీ పుష్ప్‌కుమార్ ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా ఇటీవల ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఏయూ హూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ విభాగం ద్వారా 'అక్షయపథ్ – ఏ లీడర్‌షిప్ డవలప్‌మెంట్ ఇనీషియేటివ్ త్రూ ఎమోషనల్ అండ్ సోషల్ ఇంటిలిజెన్స్ కాంపిటెన్సీస్, ఏ కేస్ స్టడీ ఇన్ హెచ్‌పీసీఎల్' అంశంపై జరిపిన పరిశోధనలకు గాను ఆయనకు ఈ డాక్టరేట్ లభించింది. వీసీ చేతుల మీదగా ఈ డాక్టరేట్ అందుకున్న సీఎండీ పుష్పకుమార్ వీసీ ప్రసాదరెడ్డితో ప్రత్యేకంగా బేటీ అయ్యారు. ఏయూకి ఉత్తమ నాక్ ర్యాంకింగ్‌తో పాటు విభిన్న అంశాల్లో వర్సిటీ సాధిస్తున్న ప్రగతిని ఈ సందర్భంగా వీసీ ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ పాల్గొన్నారు.

## ఏయూని సందర్శించిన

# నీతిఆయోగ్ టీమ్

**వీసీ, రిజిస్ట్రార్‌లతో సమావేశమైన టీమ్ సభ్యులు**

**సీఎస్ఐఆర్ ఫెలోషిప్ హెూల్డర్స్‌తో ఇంట్రాక్షన్**



వివరాలు 4 లో..

# ఏయూలో విదేశీ దరహాసం




వివరాలు 2లో



# ఏయూలో.. విదేశీ దరహాసం

విదేశీ విద్యార్థుల కోలాహలం
ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ప్రత్యేక
ఆకర్షణగా నిలుస్తోంది. ఉన్నత చదువుల కోసం
వర్సిటీకి వచ్చి వారి కలలను సాకారం చేసుకున్న ఎందరో
విదేశీ విద్యార్థులు ఇక్కడి జ్ఞాపకాలను వారి సెల్ ఫోన్‌లలో
నిక్షిప్తం చేసుకుంటున్నారు. ఉన్నత చదువులో వారిని
అగ్రగామిగా నిలిపిన ఆంధ్రవిశ్వవిద్యాలయం వారి జీవిత
మజిలిలో అత్యంత కీలకమంటూ ఆనందం దరహాసం
వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కొందరు వర్సిటీ విదేశీ
విద్యార్థులు పరిపాలన భవనం ఎదుట పోటోలు
దిగుతూ ఇలా ఆనందపరవశితులయ్యారు.

- ఏయూ న్యూస్






## పెరుగుతున్న విదేశీయుల సంఖ్య..

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో విదేశీ విద్యార్థుల సంఖ్య ఏటా
పెరుగుతూ వస్తోంది. గత ఏడాది ఏయూ విదేశీ విద్యార్థుల సంఖ్య వెయ్యి
మార్కును ఏయూ దాటిని విషయం తెలిసిందే. ఈ ఏడాది
ఆంధ్రవిశ్వవిద్యాలయం ఏ ప్లస్ ప్లస్ నాక్ ర్యాంక్ సాధించింది. దీంతో
దేశంలో ఉత్తమ విశ్వవిద్యాలయాల కెటగిరిలో ఏయూ ముందు వరసలో
నిలవడంతో విదేశీ విద్యార్థుల సంఖ్య మరింత పెరగనుంది.
ప్రస్తుతం ఆంధ్రవిశ్వవిద్యాలయంలో 50 దేశాలకు చెందిన 1000
మందికి పైగా విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. వీరిలో ఎక్కువ
మంది ఆసియా, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా దేశాలకు చెందిన విద్యార్థులు
ఎక్కువగా ఉంటున్నారు. ఎక్కువ మంది ఏయూ ఇంజినీరింగ్ విభాగాల్లో
విద్యనభ్యసించేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో పాటు ఎంబీఏ,
కామర్స్, లా, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఆంథ్రోపాలజీ, ఎకనామిక్స్ ఇలా పలు
విభాగాల్లో వీరి ప్రవేశాలు అధికంగా ఉంటున్నాయి. వర్సిటీ యంత్రాంగం
విదేశీ విద్యార్థుల భద్రత, సౌకర్యాలు విషయంలో ప్రత్యేక శ్రద్ధ
తీసుకుంటుంది. దీంతో పాటు భోధన, స్నేహపూర్వక వాతావరణం
విషయంలో ఏయూ పూర్వవిద్యార్థులైన ఆయా దేశాల విద్యార్థుల
ప్రోత్సాహం, సలహాలతో ఎక్కువ మంది ఉన్నత విద్యనభ్యసించేందుకు
ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని డిస్టినీగా మార్చుకుంటున్నారు.












# ఈ వారం డాక్టరేట్లు

## సులోచన రాణికి డాక్టరేట్




**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థిని విన్నకోట సులోచన రాణికి డాక్టరేట్ లభించింది. ఏయూ భూభౌతిక శాస్త్రం కళాశాలలో 'ఇంటిగ్రేటెడ్ జియోస్పేషియాల్ అండ్ జియో ఎలెక్ట్రికల్ టెక్నిక్స్ ఫర్ గ్రౌండ్ వాటర్ అసెస్మెంట్ ఇన్ ఎ హిల్లి రీజియన్ ఆఫ్ ఈస్టర్న్ ఘాట్స్ ఆఫ్ ఇండియా' అనే అంశంపై చేసిన పరిశోధనలకుగాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో సులోచన రాణి ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య షేక్ కరీమున్నీషా బేగం పర్యవేక్షణలో సులోచన రాణి పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో పాటు వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు సులోచన రాణికి అభినందనలు తెలియజేశారు.

## కృష్ణ భారతికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థిని పరిమి కృష్ణ భారతికి డాక్టరేట్ లభించింది. ఏయూ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం కళాశాలలో ' ఎక్స్పరిమెంటల్ అండ్ థియరిటికల్ స్టడీస్ ఆన్ ఏ డైరెక్ట్ ఇంజక్షన్ డీజిల్ ఇంజిన్ ఫ్యూల్డ్ విత్ గాసియోస్ ఫూయల్ ఎన్రిచెడ్ కుసుమ్ సీడ్ ఆయిల్ బయోడీజిల్' అనే అంశంపై చేసిన పరిశోధనలకుగాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో కృష్ణ భారతి ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య ఎస్.కె.భట్టి పర్యవేక్షణలో కృష్ణ భారతి పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో పాటు వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు కృష్ణ భారతికి అభినందనలు తెలియజేశారు.

## గోపీకృష్ణకు డాక్టరేట్




**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి పుల్లూరి గోపీ కృష్ణకు డాక్టరేట్ లభించింది. ఏయూ మెకానికల్ ఇంజినీరింగ్ కళాశాలలో 'ఎక్స్‌పెర్‌మెంటల్ స్టడీస్ ఆన్ ఏ డీజిల్ ఇంజిన్ ఫ్లూయిడ్ విత్ $Al_2O_3$ నానోపార్టికల్స్ డిస్ప్రెస్ట్ స్కేలీకీర ఒలియోసా బయోడీజిల్' అనే అంశంపై చేసిన పరిశోధనలకుగాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో గోపీ కృష్ణ ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య కె.టి.బలరామ్ పడాల్ పర్యవేక్షణలో గోపీ కృష్ణ పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో పాటు వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు గోపీ కృష్ణకు అభినందనలు తెలియజేశారు.


## సుధా మాధురికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థిని ఈద సుధా మాధురికి డాక్టరేట్ లభించింది. ఏయూ విద్యా విభాగంలో 'లెర్నింగ్ స్టైల్స్ ఆఫ్ సెకండ్రీ స్కూల్స్ స్టూండెంట్స్ థైయిర్ ఇన్‌ట్రస్టు అండ్ అచ్చీవ్‌మెంట్ ఇన్ బైలాజికల్ సైన్సు ఇన్ విశాఖపట్నం డిస్ట్రిక్ట్' అనే అంశంపై చేసిన పరిశోధనలకుగాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో సుధా మాధురి ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య టి.షారోన్‌రాజు పర్యవేక్షణలో సుధా మాధురి పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో పాటు వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు సుధా మాధురికి అభినందనలు తెలియజేశారు.

# పర్యావరణ మార్పులపై సెప్టెంబర్‌లో సదస్సు

**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వవిద్యాలయం సముద్ర అధ్యయన విభాగం ఆధ్వర్యంలో వాతావరణ మార్పుల అధ్యయనాలకు సంబంధించి 'వాతావరణ, సముద్ర ప్రక్రియల్లో ప్రస్తుత పోకడలు' అంశంపై జాతీయ సదస్సును సెప్టెంబర్‌లో నిర్వహించనున్నారు. ఈ మేరకు సదస్సుకు సంబందించిన పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. సముద్ర అధ్యయన శాస్త్ర విభాగం సిప్టెంబర్‌లో ప్లాటినం జూబ్లీ వేడుకలను జరుపుకోనుంది. దీనిలో భాగంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాసరావు, విభాగాధిపతి ఆచార్య పి.సునీత, బీవోఎస్ చైర్మన్ ఆచార్య, సి.వి. నాయుడు, ఆచార్య ఒ.ఎస్.ఆర్ భానుకుమార్, ఆచార్య విఠల్‌మూర్తి , డాక్టర్ ఆర్.ఆర్.రావు, డాక్టర్ సి.వి.కె.ప్రసాదరావు, డాక్టర్



వి.ఎస్.ఎన్.మూర్తి, డాక్టర్ కె.సోమసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్ బ్యాడ్మింటన్ జట్టు ఎంపిక



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాలయం బాల్ బ్యాడ్మింటన్ పురుషుల జట్టు ఎంపిక ఇటీవల జరిగింది. ఈ సందర్భంగా ఈ ఏడాది వర్సిటీ జట్టుకు ఎంపికైన విద్యార్థులను ఏయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ సంచాలకుడు ఆచార్య ఎన్.విజయమోహన్ అభినందించారు. ఈ జట్టు ఆలిండియా ఇంటర్ యూనివర్శిటి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొంటుందన్నారు. ఈ పోటీలు మే 31 నుంచి జూన్ 3 వరకు జైపియార్ యూనివర్సిటిలో పోటీలు జరుగుతాయన్నారు. జట్టు మేనేజర్‌గా జి.రామకృష్ణ, కోచ్‌గా డాక్టర్ జి.వెంకటేష్ పాల్గొంటారన్నారు.

## ఏయూని సందర్శించిన

# నీతిఆయోగ్ టీమ్

### వీసీ, రిజిస్ట్రార్‌లతో సమావేశమైన టీమ్ సభ్యులు

### సీఎస్ఐఆర్ ఫెలోషిప్ హెూల్డర్స్‌తో ఇంట్రాక్షన్











**ఏయూ న్యూస్, మే :** నీతి ఆయోగ్ బృందం ఇటీవల ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షణలోని ఈ సంస్థకు చెందిన సభ్యులు అనంత్ ఎస్ పంథ్, ఎం.మూర్తిలతో కూడిన బృందం ఈ పర్యటనలో పాల్గొంది. సీఎస్ఐఆర్ సంస్థ సూచనల మేరకు నీతిఆయోగ్‌కు చెందిన ఈ బృంద సభ్యులు సీఎస్ఐఆర్ ఫెలోషిప్ హెూల్డర్స్‌తో ఇంట్రాక్షన్‌తో పాటు వారి ద్వారా జరుగుతున్న పరిశోధక ప్రాజెక్టుల పనితీరును పర్యవేక్షించేందుకు ఏయూకు విచ్చేశారు. ఏయూ ఆర్ అండ్ డీ డీన్ ఆచార్య బసవయ్య ఆధ్వర్యంలో తొలుతా వీరు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సీఎస్ఐఆర్ ఫెలోషిప్స్ ద్వారా జరుగుతున్న ప్రాజెక్టులపై చర్చించారు. వర్సిటీలో ఈ ప్రాజెక్టుల పనితీరు, పరిశోధన అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆంధ్రవిశ్వవిద్యాలయంలో సీఎస్ఐఆర్ ఫెలోషిప్స్ ద్వారా పరిశోధనలు చేస్తున్న పరిశోధక విద్యార్థులతో ఇంట్రాక్షన్ నిర్వహించారు. సమయానికి సీఎస్ఐఆర్ నిధులు అందుతున్నాయా, మీ పరిశోధనాంశాలు ఏంటి, పరిశోధనల్లో పురోగతి ఏలా ఉంది, మీ గైడ్ నుంచి, విశ్వవిద్యాలయం నుంచి ప్రోత్సాహం లభిస్తుందా అనే అంశాలపై వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఆయా పరిశోధక విద్యార్థుల గైడ్‌లతోను ఆ బృంద సభ్యులు సమావేశమయ్యారు. అనంతరం బృంద సభ్యులు ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డితో మర్యాద పూర్వకంగా సమావేశమయ్యారు. సీఎస్ఐఆర్ ఫెలోషిప్‌ల ద్వారా వర్సిటీ పరిశోధకలు చేస్తున్న ప్రాజెక్టులపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఆ బృంద సభ్యులను వర్సిటీ తరపున సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, డీన్ ఆచార్య బసవయ్య, ప్రిన్సిపల్ ఆచార్య నరసింహారావు, ఆచార్య కె.శ్రీనివాస్, విదేశీ వ్యవహారాల డీన్ ఆచార్య ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాల్లో ప్రతిభ చూపిన

# విద్యార్థులకు వీసీ అభినందన





**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వవిద్యాలయం డిగ్రీ ఫలితాలలో ప్రతిభ చూపిన విద్యార్థులను వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి ఇటీవల తన కార్యాలయంలో అభినందించారు. సత్య డిగ్రీ కళాశాలకు చెందిన కొమ్మురు రమ్య యూనివర్సిటీ టాపర్‌గా నిలవడంతో పాటు విజయనగరం జిల్లా పరిధిలో ఈ కళాశాల విద్యార్థులు కె.రమ్య, టి.ఊర్మిళ టాపర్లుగా నిలిచారు. దీంతో వారికి వీసీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, సత్య గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్ స్టిట్యూషన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శశిభూషణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.సాయి దేవ మణి, విభాగాధిపతి డాక్టర్ ఎస్.వరూధిని పాల్గొన్నారు.

# సదస్సు పోస్టర్ ఆవిష్కరణ



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వవిద్యాలయం బయో కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'ట్రెండ్స్ ఇన్ ఎమర్జింగ్ నానో బయో టెక్నాలజీ – కరెంట్ అప్లికేషన్స్ అండ్ ఫ్యూచర్ ప్రాస్పె'కప్' సదస్సు పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఇటీవల తన కార్యాలయంలో ఆవిష్కరించారు. జూలై 15వ తేదీన ఏయూ టీఎల్ఎన్ సభా మందిరంలో ఈ జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాసరావు, అకడమిక్ అఫైర్స్ డీన్ ఆచార్య ఎన్.ఎన్.కిషోర్‌బాబు, సదస్సు కన్వీనర్ ఆచార్య పి.రాధిక తదితరులు పాల్గొన్నారు.




# ఏయూలో సెల్ఫ్‌సపోర్ట్ కోర్సుగా ఎమ్మెస్సీ ఫుడ్ టెక్నాలజీ

**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సెల్ఫ్ సపోర్ట్ విధానంలో బీఎస్సీ (హానర్స్), ఎమ్మెస్సీ ఫుడ్ సైన్స్ టెక్నాలజీ కోర్సులను అందుబాటులోకి తెచ్చింది. ఈ మేరకు ఆయా కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తూ ఇటీవల ఏయూ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ఆచార్య డి.ఎ.నాయుడు ప్రకటన విడుదల చేశారు. ఆయా కోర్సుల్లో విద్యాసంవత్సరానికి 40 సీట్లుతో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కోర్సు ఫీజుగా రూ.65 వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. జూన్ 2వ తేదీ నుంచి అర్హతగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు స్వీకరణకు జూన్ 12వ చివరి తేదీగా పేర్కొన్నారు. అనంతరం మెరిట్ జాబితాను రూపొందించి 14వ తేదీన కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగు తుందన్నారు. అనంతరం ప్రవేశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. నూతన విద్యా విధానం 2020లో పేర్కొన్న విధంగా ఈ కోర్సుకు మల్టీ ఎంట్రీ, ఎగ్జిట్ ఆప్షన్ను కల్పించినట్లు ఆచార్య నాయుడు తెలిపారు. ఒక ఏడాది కోర్సు పూర్తి చేస్తే సర్టిఫికెట్, రెండు సంవత్సరాలు కోర్సు పూర్తిచేస్తే డిప్లొమా, మూడు సంవత్సరాల కోర్సు పూర్తిచేస్తే బ్యాచలర్ డిగ్రీ, నాలుగు సంవత్సరాల కోర్సు పూర్తి చేస్తే హానర్స్ డిగ్రీ, ఐదు సంవత్సరాలు కోర్సు పూర్తిచేస్తే ఎమ్మెస్సీ డిగ్రీ అందిస్తారన్నారు. ఇంటర్ ఎంపీపీ, బైపీసీ విద్యార్థులు ఈ కోర్సుల్లో చేరేందుకు అర్హులుగా పేర్కొన్నారు. దరఖాస్తులను పెదవాల్తేరు ఐ హాస్పటల్ దరి ఏయూ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయంలో ఈ నెల 12వ తేదీ సాయంత్రం 5 గం టలలోపు అందజేయాలని సూచించారు.



## మొక్కల సంరక్షణపై

# ఏయూ ప్రత్యేక శ్రద్ధ

**మొక్కల పరిరక్షణపై ప్రణాళికబద్ధంగా ముందడుగు**

**మైదానం చుట్టూ ఆహ్లాదాన్ని పెంచుతున్న మొక్కలు**

ఆంధ్ర విశ్వవిద్యాలయం మైదానాల చుట్టూ నాటిన మొక్కలను వర్సిటీ యంత్రాంగం కంటికిరెప్పలా సంరక్షిస్తోంది. ఆయా మొక్కల సంరక్షించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. క్రమం తప్పకుండా మొక్కలకు నీరు పోయడంతో పాటు ఆయా మొక్కల చుట్టూ కంచె ఏర్పాటు చేయడం, పశువుల నుంచి రక్షణ కల్పించడం, ఎదుగుదలకు అవసరమైన రసాయనాలు సకాలంలో పిచికారి చేయడం చేస్తోంది. దీంతో ఇంజినీరింగ్ కళాశాల మైదానం చుట్టూ నాటిన మొక్కలతో పాటు వర్సిటీలోని పలు చోట్ల నాటిన మొక్కలు ఏపుగా పెరుగుతూ వర్సిటీ ఆహ్లాదాన్ని మరింత పంచుతున్నాతున్నాయి. విద్యార్థులు, ఉద్యోగులతో పాటు సందర్శకులను సైతం ఆకట్టుకుంటున్నాయి.

- ఏయూ న్యూస్















Chief Patron Prof. P.V.G.D.Prasad Reddy, Chief Editor & Publisher Prof. M.James Stephen,
Editorial Team Prof. G.Girija sankar, Dr. Ch.Satyanarayana, Mr. P.Ravindrababu, Mr.V.V.S.V.Narasimham,
Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone: 0891-284422